ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 53 పేజీలు - 04 వెల - 04/- గురువారం 28 నవంబర్ 2024

## యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం

**రాష్ట్ర విద్య, శాఖల మంత్రి నారా లోకేశ్**

**స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై సమీక్ష**



2లో

# రాజ్యసభ రేసులో కూటమి కీలక నేతలు ?

**మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి**

**మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం**

**దాదాపు ఖరారైనట్లు చెబుతున్న నేతలు**

**మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ**

**జనసేన నుంచి నాగబాబుకు అవకాశం??**

2లో

## విశాఖ ఠాగూర్ ల్యాబ్స్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆరా

**విశాఖ ఠాగూర్ ఫార్మా ల్యాబ్స్ పరిశ్రమలో విషవాయువులు లీక్**

**ఒడిశాకు చెందిన కార్మికుడి మృతి**

**బాధితులకు అండగా నిలవాలని అధికారులను ఆదేశించిన సీఎం**



2లో

## ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తాం

# నిధులు ఇవ్వండి

**ప్రధాని మంత్రి మోదీతో ఏపీ డిప్యూటీ సీఎం**

న్యూ ఢిల్లీ ఆంధ్ర ప్రగతి నవంబర్ 27:
దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం గాలికొదిలేసిందని, కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి తెలియచేశారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటనలో భాగంగా జాతీయ



నాయకులు, కేంద్ర మంత్రులను వరుసగా కలిసి రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర పెద్దల ముందు ఉంచిన పవన్ నేడు ప్రధానితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

మిగతా 2లో



## రఘురామ చిత్రహింసల కేసులో... విజయపాల్ కు 14 రోజుల రిమాండ్



**కస్టడీలో రఘురామను చిత్రహింసలు పెట్టారంటూ విజయపాల్ పై ఆరోపణలు**

**నాడు సీఐడీ అదనపు ఎస్పీగా ఉన్న విజయపాల్**

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 27:
ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ విశ్రాంత ఏఎస్పీ విజయపాల్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. విజయపాల్ ను నిన్న ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణ అనంతరం పోలీసులు అరెస్ట్ చేశారు.

మిగతా 2లో

## మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే

**రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి**

**మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి**

**మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం**

**మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



2లో

## మైనారిటీ విద్యార్థులకు డిఎస్ సి ఉచిత కోచింగ్.!

**-మైనారిటీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు.**

**-రాష్ట్ర న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 27:
రాష్ట్రంలోని మైనార్టీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా అమలు చేస్తున్నదని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీ ఎస్ సి -2024 ను కూటమి ప్రభుత్వం నిర్వహించబోతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా డీఎస్ సి కి హాజరయ్యే రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు.



మిగతా 2లో

## గంజాయి అమ్మేవారి కుటుంబానికి

# సంక్షేమం కట్!

**నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ**

**ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఇకపై ఈగల్ గా మార్పు**

**గంజాయి, డ్రగ్స్ పైఉక్కుపాదం మోపాలన్న లోకేశ్**




ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 27:
రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిస్థాయి నియంత్రణకు యుద్ధం చేయాలని, ఇకపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఉక్కుపాదం మోపాలని ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం మూడో సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ భేటీకి హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షత వహించారు. మిగతాది 2లో...

## ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విండో విధానం కావాలి

**ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సింగిల్ విండోకు కస్టోడియన్ గా ఉంటుంది**

**కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్‌కు విజ్ఞప్తి చేసిన మంత్రి పవన్ కళ్యాణ్**



న్యూ ఢిల్లీ ఆంధ్ర ప్రగతి నవంబర్ 27:
ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ %-% వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్‌కు తెలియచేశారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ భూపేంద్ర యాదవ్‌తో సమావేశమయ్యారు.

మిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తాం నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర విజన్ ను ప్రధాని ఎదుట ఉంచారు. ఆంధ్రప్రదేశ్ లోని మారుమూల గ్రామాల్లో సైతం ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందించే జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.23 వేల కోట్లను కేటాయిస్తే, దానిలో కేవలం రూ.2 వేల కోట్లను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరాలను మోడీకి తెలిపారు. ఖర్చు చేసిన నిధుల వల్ల పూర్తయిన పనులు కూడా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా, నాసిరకంగా చేశారని పేర్కొన్నారు.

# గంజాయి అమ్మేవారి కుటుంబానికి సంక్షేమం కట్!

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ను 'ఈగిల్' గా (ELITE ANTI-NARCOTICS GROUP FOR LAW ENFORECEMENT - EAGLE) మారుస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో నారా లోకేశ్ మాట్లాడుతూ గంజాయి, సాగు కట్టడికి టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. గంజాయి సాగు ధ్వంసానికి డ్రోన్లను వినియోగించాలని ఆదేశించారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న వారి ఫొటోలను ప్రత్యేక వెబ్ సైట్ లో, పోలీస్ స్టేషన్ లో పొందుపర్చాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్ చేయాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. గంజాయి పండించకుండా అవగాహన కల్పించడంతో పాటు వారికి ప్రత్యామ్నాయం కూడా కల్పిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ సమావేశంలో పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆమె వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అనిత, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమలరావు, 'ఈగిల్' ఐజీ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయపాల్ కు 14 రోజుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)
ఆయనను గుంటూరు తరలించి, కోర్టులో హాజరుపరిచారు.
విజయపాల్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరారు. రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెట్టడం వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. దీని వెనుక కుట్రదారులు ఎవరో తేలాలంటే విజయపాల్ ను కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి ఉందని పోలీసులు కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో, న్యాయస్థానం విజయపాల్ కు రెండు వారాల రిమాండ్ విధించింది.

# మైనారిటీ విద్యార్థులకు డిఎస్ సి ఉచిత కోచింగ్.!

(మొదటి పేజీ తరువాయి)
మైనారిటీ విద్యార్థులైన ముస్లింలు, క్రైస్తవులు (బి సి –సి ), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు తదితరులుకు ఉచిత కోచింగ్ ప్రోగ్రామ్‌ను అందించడానికి అర్హులైన సంస్థలు మరియు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట్రంలోని ఆసక్తిగల సంస్థలు, అభ్యర్థులు వెబ్‌సైట్: www.apced-mmwd.org పోర్టల్ ద్వారా లేదా డైరెక్టర్ కార్యాలయం, మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం, స్వాతి థియేటర్ ఎదురుగా, భవానీపురం, విజయవాడ–520012కి 10/12/2024న లేదా అంతకు ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర ముఖ్య వివరాలు తెలుసుకొనుటకు 0866-2970567ఈ –మెయిల్ ఐడి: cedmap2017@gmail.com సంప్రదించవచ్చునని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి మైనారిటీలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

# ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విండో విధానం కావాలి

(మొదటి పేజీ తరువాయి)ఈ సందర్భంగా ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఎగుమతి చేసే విషయంలో సింగిల్ విండో విధానం ఉంటే మేలు జరుగుతుందని, ఈ విధానానికి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కస్టోడియన్ గా వ్యవహరిస్తుందని ఈ ప్రతిపాదనను కేంద్రం పరిశీలించాలని పవన్ కోరారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది. తద్వారా ఈ–వేలం ద్వారా రెవెన్యూ పెరుగుతుందన్నారు. ఎర్రచందనం అరుదైన వృక్ష సంపద అని ఆంధ్ర ప్రదేశ్ అటవీ ప్రాంతంలోనే పెరుగుతుంది. ఈ క్రమంలో కేంద్రం నిబంధనలను సవరించి ఆంధ్రప్రదేశ్ వెలుపల పట్టుబడిన ఎర్రచందనం సైతం సింగిల్ విండో వేలంలో భాగంగా కస్టోడియన్‌గా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పట్టుబడిన ఎర్రచందనం అమ్ముకోవడానికి కుదరదని అమ్మకాలు, ఎగుమతులు ఒకే విధానం ద్వారా కొనసాగుతాయని చెప్పారు. కేంద్ర పర్యవేక్షణతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కస్టోడియన్ గా కొనసాగుతుందని పవన్ కల్యాణ్ వివరించారు.

# మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే

న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి నవంబర్ 27:
మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

# గౌతమ్ అదానీపై లోక్‌సభలో విపక్షాల గందరగోళం

న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి వంబర్ 27: అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు. అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదింస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం

## రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై సమీక్ష



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 27:స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# రాజ్యసభ రేసులో కూటమి కీలక నేతలు ?



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 27:
ఆంధ్రప్రదేశ్ కూటమి నేతల్లో రాజ్యసభ రేస్ మొదలైంది. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది ఎలక్షన్ కమిషన్. దాంతో, కూటమి పార్టీల మధ్య వేడి రాజుకుంది. మరి, మూడు సీట్లను సమానంగా ముగ్గురూ పంచుకుంటారా? లేక లెక్కల ప్రకారం ముందుకెళ్తారా?. అసలు, రాజ్యసభ రేస్‌లో ఎవరున్నారు?. ఏ పార్టీ నుంచి ఎవరు సీటు ఆశిస్తున్నారనేది హాట్ టాపిక్ గా మారింది..ఏపీలో రాజ్యసభ రేస్ ఉత్కంఠ రేపుతోంది. రాజ్యసభ సభ్యత్వం కోసం పోటీపడుతున్నారు కూటమి నేతలు.. అయితే, మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి దాదాపు ఖరారైనట్టు చెబుతున్నారు.. మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని.. మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ ఉందని అంటున్నారు. ఇక.. టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నట్టు సమాచారం..! అలాగే, జనసేన నుంచి నాగబాబు.. బీజేపీ నుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రేస్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. అయితే.. ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండింటికి నాలుగేళ్ల చొప్పున పదవీకాలం ఉండగా.. ఒక్కదానికి మాత్రం కేవలం రెండేళ్ల టర్మ్ మాత్రమే మిగులుంది. దాంతో, నాలుగేళ్ల పదవీకాలం ఉన్న సీట్ల కోసమే పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. నాలుగేళ్ల టర్మ్ ఉన్న సీట్లలో ఒకటి టీడీపీకి ఖరారైందట. రీసెంట్‌గా రాజ్యసభకు రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావే.. మళ్లీ ఈ సీటును దక్కించుకోబోతున్నట్టు సమాచారం. నాలుగేళ్ల టర్మ్ ఉన్న రెండో సీటు కోసం విపరీతమైన పోటీ నడుస్తోంది. ఈ సీటును జనసేనకు ఇస్తే మెగా బ్రదర్ నాగబాబుకు అవకాశం ఇవ్వొచ్చని టాక్. ఒకవేళ రెండేళ్ల టర్మ్ సీటును గాని జనసేనకు కేటాయిస్తే మాత్రం నాగబాబు తప్పుకోవచ్చనే మాట వినిపిస్తోంది. ఇక, బీజేపీ నుంచి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. కిరణ్‌కు బీజేపీ అధిష్టానం హామీ ఇచ్చిందని.. కచ్చితంగా సీటు దక్కొచ్చని అంటున్నారు. ఇక, టీడీపీ నుంచి సీనియర్ లీడర్లు కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నారు. కాకినాడకు చెందిన సానా సతీష్ కూడా పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. నామినేషన్లకు ఇంకా మూడ్రోజులు మాత్రమే టైముంది. ఈనెల 30లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. మరి, మూడు సీట్లను మూడు పార్టీలూ సమానంగా పంచుకుంటాయా? లేక లెక్క మారుతుందా?. మరో మూడ్రోజుల్లో తేలిపోనుంది. గతంలో 2014 ఎన్నికల తర్వాత ఏపీలో బీజేపీతో కలిసి అధికారం పంచుకున్నప్పుడు ఆ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లను ఇచ్చింది.. అనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనకు ఏపీ అసెంబ్లీ, మండలితో పాటు లోక్‌సభలో కూడా ప్రాతినిధ్యం ఉంది. రాజ్యసభలో కూడా ఆ పార్టీ అడుగు పెడితే మొత్తం అన్ని చట్టసభల్లో జనసేన ఖాతా తెరచినట్లవుతుంది. జనసేనతో పాటు టీడీపీకి కూడా ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఈ మూడు రాజ్యసభ బెర్త్‌లు ఏ పార్టీ ఖాతాలో వెళతాయి.. అదృష్ట జాతకులు ఎవరౌతారు అనేదే అత్యంత ఆసక్తికరం. అయితే, గత కొన్నేళ్లుగా రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. దీంతో తిరిగి పూర్వ వైభవం దిశగా ప్రస్తుతం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముగ్గురు వైఎస్‌ఆర్సీపీ సభ్యులు రాజీనామా చేయడంతో ఏర్పడ్డ మూడు ఖాళీల విషయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది.. ఆసక్తికరంగా మారింది.
ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైఎస్‌ఆర్సీపీకి ఉన్న ఎమ్మెల్యేలు 11 మంది మాత్రమే. దీంతో ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచేందుకు కూడా అవకాశం లేదు.. దీంతో మున్ముందు ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాలన్నీ టీడీపీ కూటమికే దక్కనున్నాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 28 నవంబర్ 2024

# డిసెంబర్ 12న నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

-టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి.

-12 విభాగాలలో పోటీలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 27:

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో డిసెంబర్ 12వ తేదీ నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో టోర్నమెంట్ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు,శాంతినికేతన్ విద్యాసంస్థల సలహాదారు సుధాకర్, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 12వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ నీర్యాంకింగ్ టోర్నమెంట్ లో 12 వివిధ వయసు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందే వారు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్ర జట్టులో అవకాశం కల్పించబడుతుందన్నారు.

ఈనెల 6వ తేదీ లోపు ఎంట్రీలను ఆంధ్ర చెస్ అసోసియేషన్ వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. వయసు ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ట్రోఫీలు,పతకాలు అందజేయడం జరుగుతుందని,నంద్యాల ప్రాంత చదరంగం క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, నంద్యాల క్రీడా భారతి కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి, సచివాలయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసినజిల్లా కలెక్టర్.!







ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ/నంద్యాల 27:
దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నే గ్రామంలో అంగన్వాడి, గ్రామ సచివాలయ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అంగన్వాడి కేంద్ర తనిఖీలో భాగంగా పిల్లలకు సంబంధించిన హాజరు నమోదు వివరాలను అంగన్వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు ఎంతమంది ఉన్నారు, రోజు వారికిచ్చే ఆహార మెనూ, వయసుకు తగ్గట్టు పొడవు, బరువు ఉన్నారా లేదా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలకు వచ్చే పోషణ్ అభియాన్ కిట్లను సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో గుడ్లు లేవని కార్యకర్త సమాధానం చెప్పడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ ముందుగానే తెప్పించుకోవాల్సిన బాధ్యత లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రాన్ని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. టాయిలెట్లను పరిశీలిస్తూ ట్యాప్ కనెక్షన్ ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంటి పిల్లలతో ముచ్చటించారు.

అనంతరం గ్రామ సచివాలయ కేంద్రాన్ని తనిఖీ చేస్తూ వ్యవసాయ సిబ్బందితో రైతుల బీమా ప్రీమియం చెల్లింపుపై కలెక్టర్ ఆరా తీశారు. గ్రామ సచివాలయ సమీపంలో ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ పంట బీమా ప్రీమియం చెల్లింపు ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సర్వీసులు గడువులోగా అందించాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు ఎలా



చదువుతున్నారని ఉపాధ్యాయులని ఆరాతీస్తూ శ్రద్ధగా నేర్పించాలని కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు పాఠశాలకు గైరాజరు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు అందుబాటులో వున్న టాయిలెట్లను వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# కార్యకర్తలే పార్టీకి మూలం..

## వారి సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం.

-శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు నవంబర్ 27:
ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు.క్షేత్ర స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి.రూ.100/- ల సభ్యత్వ నమోదుతో రూ.5లక్షల ప్రమాద భీమా వస్తుందన్నారు.మీ అందరీకృషి వల్లే రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందా మీ సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా ఐదేళ్లలో వైసీపీ చేయలేని అభివృద్ధి పనులను ఐదు నెలల్లోనే చేసి చూపిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం.
శ్రీశైలం నియోజకవర్గం లో ఐదేళ్లలో విచ్చల విడిగా అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రోద్బలంతో గన్ కల్చర్ కుపాల్పడుతున్నారు.ఇందుకు ఉదాహరనే తెలంగాణా లో సున్నిపెంట కు చెందిన వైసీపీ నాయకుడు వట్టి వెంకట రెడ్డి అరెస్టు, అక్రమ ఆయుధాల పట్టివేత.
గన్ లతో టిడిపి శ్రేణులను భయపెట్టలేరు.. చిన్నప్పుడే బాంబ్ లతో అడుకున్న చరిత్ర మాది అక్రమాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు.

# ప్రమాదాలు జరిగితేనేనా అధికారులు స్పందించేది

-జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.

**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 27:**




మహానంది మండలం బుక్కపురం గ్రామంలో మండల విద్యాశాఖ కార్యాలయం ప్రక్కన వున్న అంగన్వాడీ స్కూల్ ప్రభుత్వ స్కూల్ అనుకోని వున్న భవనానికి రంగులు వేసి హంగామా చేశారు బాగానే వుంది కానీ అక్కడ పాడగొట్టిన భవనపు శిదిలాలు ఇంకా భవనానికి ఇనుప చువ్వలతో వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి స్కూల్ ముందు మట్టిదిబ్బను సరిచేయక పోవడం వలన చిన్నపిల్లలకు ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం వుంది కానీ అధికారుల నిర్లక్ష్యం వలన ఇలాంటి వాటిని వదిలి వేశారు. ప్రమాదం జరిగితేనే గాని స్పందించరని గాలి రవిరాజ్ అధికారులను సూటిగా ప్రశ్నించారు ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేని తరుణంలో అక్కడి పిల్లల తల్లిదండ్రులతో ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని వారు హెచ్చరించారు.

# విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించండి.



ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 27: విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలని మహానంది మండల ఏఈ ప్రభాకర్ రెడ్డి బొల్లవరం గ్రామంలో వినియోగదారులకు సూచించారు. విద్యుత్ బిల్లులు వినియోగదారులకు అందజేసిన 15 రోజుల లోపల చెల్లిస్తే ఎలాంటి సర్ చార్జీలు ఉండవని లేదంటే 25 రూపాయలు అదనంగా ప్రతి నెల సర్ చార్జీల రూపంలో వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించని వినియోగదారులకు సంబంధించి విద్యుత్ కనెక్షన్లు తొలగించబడతాయన్నారు. కావున అన్ని గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు ఇల్లు మరియు బోర్లు బావులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు.

# ఉర్దూ,ఆంగ్ల మాధ్యమంతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు కు మంత్రికి వినతి.

**ఆంధ్ర ప్రగతి**
**నంద్యాల టౌన్ నవంబర్ 27:**



ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాషా సిద్ధికి అధ్యక్షతన నంద్యాల పట్టణం లో ముస్లిం పేద విద్యార్థుల కు ఉర్దూ, ఆంగ్ల మాధ్యమం లో రెసిడెన్షియల్ పాఠశాల వచ్చే ఏడాది లోపు ఏర్పాటు చేయుటకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి ఈ విషయం లో సానుకూలం గా స్వదించారు.. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న ఆశీస్సులతో హైందవ శంఖారావానికి నాంది



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం నవంబర్ 27:
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాల పై రాజకీయ పెత్తనం వీడి స్వయం ప్రతిపత్తి కోసం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో 5 జనవరి 2025 న జరగబోతున్న భారీ బహిరంగ సభ హైందవ శంఖారావం కు సంబంధించిన మొట్ట మొదటి మండల హిందూ సమ్మేళనం శ్రీశైలం లో బుధవారం జరిగింది.ఈ సందర్భంగా పలువురు స్వామీజీలు వేద ఆశీర్వచనాలతో మండల సమ్మేళనాన్ని ప్రారంభించారు ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ యుగంధర్ గారు దేవాలయాల్లో రాజకీయ జోక్యాలు మితిమీరాయి అన్నారు.హైందవ శంఖారావం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కో కన్వీనర్ యర్రం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజానికి దేవాలయాలను స్వయంగా నిర్వహించుకునే శక్తి ఉందని దేవాలయాలు రాజకీయ నిరుద్యోగులకు అడ్డాలు కాదని అన్నారు.ఈ సమ్మేళనంలో హైందవ శంఖారావం జిల్లా కన్వీనర్ కిషోర్ ,రవాణా ప్రముఖ్ రాంప్రసాద్ నంద్యాల జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గిరిధర్ బాబు , ఎలిశెట్టి మణికంఠ ,మల్లికార్జున , కాశయ్య నారాయణ, సంజీవరాయుడు మరియు వెయ్యికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 నాటికి 1169 గృహాలు పూర్తి కావాలి.

-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 27:
ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూఫ్ స్థాయి, ఆర్ సి స్థాయిలో ఉన్న 1169 గృహాలు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తిస్థాయిలో పూర్తయి గృహప్రవేశానికి సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ డిఈ, ఎ ఈలను లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పూర్తి దశలో వున్న ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ రెండవ పక్షంలో లక్ష గృహాలు పూర్తిచేసి సంబంధిత లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలన్న దృక్పథంతో జిల్లాల వారీగా లక్ష్యాన్ని కేటాయించిందన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 2822 గృహాలకు గాను 1653 గృహాలు పూర్తయ్యాయని మిగిలిన రూఫ్ స్థాయి, ఆర్




సి స్థాయిలో ఉన్న 1169 గృహాలు డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తయ్యేలా గట్టి చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిఈ, ఎ ఈలను లను ఆదేశించారు. రోజువారీగా కేటాయించిన లక్ష్యం మేరకు సంబంధిత లబ్ధిదారులను సంప్రదించి మోటివేట్ చేస్తూ సంబంధిత మెటీరియల్ విషయంలో సపోర్ట్ చేస్తూ చివరి దశలో ఉన్న ఇళ్లను త్వరితగతంగా, వేగవంతంగా పూర్తిచేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్ని మండలాల నుండి లబ్ధిదారుల జాబితా రెండు రోజుల్లో పంపడంతో పాటు సంబంధిత సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశాలు నిర్వహించుకొని రోజువారి లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డిఆర్డిఏ ద్వారా లక్ష రూపాయల రుణ మంజూరుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. అలాగే పూర్తయిన ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలను ఆదేశించారు.పీఎం జన్మాన్ కింద మంజూరైన 526 గృహాల నిర్మాణం కూడా అధ్వానరీతిలో ఉందని లబ్ధిదారులను మోటివేట్ చేస్తూ బేస్మెంట్ స్థాయికి తీసుకువచ్చి అప్డేట్ చేస్తే 70,000 రూపాయలు మంజూరు అవుతాయని కలెక్టర్ తెలిపారు. పీఎం ఏవై కింద పెండింగ్ లో ఉన్న 176 గృహాలను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే 15 రోజులు ప్రయత్న లోపం లేకుండా చివరి దశలో ఉన్న ఇళ్లను పూర్తిస్థాయికి తీసుకువచ్చి గృహప్రవేశానికి సిద్ధంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ డిఈ, ఏఈ లను ఆదేశించారు.

## శ్రీశైలం రిజర్వాయర్ నుండి

# విద్యుత్ ఉత్పత్తిని వెంటనే ఆపండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 27:
ప్రకృతి కనికరించినా, శ్రీశైలం రిజర్వాయర్ ను ఖాళీ చేస్తున్న పాలకుల వైనంపై రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం ప్రాజెక్టు నుండి దిగువకు నీళ్ళు వదలుతున్న అంశంపై బుధవారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడారు.. ఈ సందర్భంగా త్రాగు, సాగు నీటి రక్షణకు రూపొందించిన శ్రీశైలం రిజర్వాయర్ విధివిధానాలను వివరిస్తూ ,

వందలాది టీఎంసీ ల నీళ్ళు శ్రీశైలం దాటి దిగువకు వెళ్ళినప్పటికీ రాయలసీమలోని ప్రాజెక్టుల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీటిని అందించడంలో రాష్ట్ర జలవనరుల శాఖ విఫలమయిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. ఈ వర్ష సంవత్సరంలో జూన్ మొదటి నుండి నేటి వరకు కృష్ణా, తుంగభద్ర నదుల పరవళ్ళతో 1532 టీ యం సి లనదీ జలాలు శ్రీశైలం రిజర్వాయర్ కు చేరాయి. దాదాపు 100 రోజుల పాటు నిరంతర ప్రవాహం కొనసాగినప్పటికీ కృష్ణా, పెన్నా జలాల సంరక్షణలో పాలకుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. తెలుగుగంగ, గాలేరు - నగరి, హంద్రీ - నీవా, వెలుగొండ ప్రాజెక్టుల నిర్మాణాలకు, నీటి వినియోగానికి రాష్ట్ర విభజన చట్టం అనుమతులు ఇచ్చిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ నేటికి కూడా ఆయా ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టకు నీరు లభించడం లేదని ఇది జలవనరుల శాఖ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. సుమారు 885 టీ యం సిల



కృష్ణా నదీ జలాలు సముద్ర గర్భంలో కలిసినప్పటికీ, లక్షల ఎకరాల సాగునీరు, అనేక ప్రాంతాలలో త్రాగునీరు లభించని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు, సాగునీరు అవసరాలు తీరిన తరువాతనే విద్యుత్ శక్తి ఉత్పత్తి చేపట్టాలని రాష్ట్ర విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఈ విధివిధానాలలో ఏ ఒక్కటి కూడా అమలు పరచడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతోందని విమర్శించారు. నీటి పారుదల ప్రయోజనాలను ఏ విధంగానూ భంగం కలగకుండా విద్యుత్ ఉత్పత్తి చేయాలనీ, నాగార్జున సాగర్ ఆయకట్టుకు కేటాయించిన నీటి పరిమాణానికి లోబడే విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రాజెక్టు అనుమతులలో పొందుపరిచినప్పటికీ వాటిని కాలరాచి నీటిని దిగువకు తోడేయడం శోచనీయమన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు 150 టీ యం సి ల నీటిని నిల్వ చేసుకునే విధంగా శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగుల పైన 60 టీ యం సి ల నీటిని "క్యారీ ఓవర్" గా నిలువ వుంచాలని బచావత్ ట్రిబ్యునల్ స్పష్టంగా పేర్కొందనీ, ఏదైనా అవసరం కోసం విద్యుత్ ఉత్పత్తి చేసిన నాన్ పీక్ అవర్స్ లలో " రివర్సబుల్ అర్బైన్లు " ఉపయోగించి నీటిని తిరిగి శ్రీశైలం రిజర్వాయర్ లోకి ఎత్తిపోసే వెసలుబాటు కూడా వున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. కృష్ణా, తుంగభద్ర నదులపై నిర్మించిన ప్రాజెక్టులు తుంగభద్ర డ్యాం, జూరాల ప్రాజెక్టు, నాగార్జునసాగర్, పులిచింతల రిజర్వాయర్లు, ప్రకాశం బ్యారేజిలు అన్నీ జలకళలతో ఉంటే కేవలం శ్రీశైలం రిజర్వాయర్ లో మాత్రం నీరు అడుగంటే పరిస్థితి దాపురిస్తోందనీ, ఈ అంశంపై దృష్టి సారించడంలో ప్రభుత్వం విఫలమైనట్లుగా రాయలసీమ సమాజం భావిస్తోందన్నారు.

కృష్ణా జలాలను ఒడిసిపట్టి, వాటి సంరక్షణకు చేపట్టవలసిన కీలక అంశాలను దాటవేస్తూ గోదావరి కృష్ణా నదిని అనుసంధానం చేస్తే రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్ళు ఇస్తామని "ఏమార్చే" మాటలను విస్తృతంగా ప్రచారం చేయడం బాధాకరంగా ఉందన్నారు.

పాలకుల అలక్ష్యం వలన వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక కరువు, వలసలతో సహజీవనం చేస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలుపుదల చేసి, శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను కఠినంగా అమలుచేసి శ్రీశైలం రిజర్వాయర్ అడుగంటకుండా కాపాడి రాయలసీమ ప్రాంత త్రాగు, సాగునీటికి ఇబ్బందులు కలుగకుండా కాపాడాలని ప్రభుత్వానికి దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు. సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాలోని పాఠశాలలు మరియు కళాశాలలో

# అవగాహన కార్యక్రమాల నిర్వహణ

**-గుడ్ టచ్ బాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 27:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధులలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా విద్యార్థులకు డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని తెలియజేశారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని మరియు మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను



నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరియు మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లను క్లిక్ చెయ్యవద్దు మరియు వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఐటీపీ లను ఎవరితోనూ పంచుకోకూడదు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేసి సహాయం మరియు సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు మరియు ఎవరైన మైనర్ లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112/108 ద్వారా సమాచారం అందించాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.

## ప్రభుత్వం నుండి అనుమతి పొందిన

# రకాలను మాత్రమే విక్రయించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 27:

నంద్యాల జిల్లా వ్యవసాయ కార్యాలయం నందు జిల్లా వ్యవసాయ అధికారి వై. వి.మురళీ కృష్ణ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని విత్తన శుద్ధి కేంద్రాల యజమానులకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, నంద్యాల వారు మురళీ కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేసుకోవాలని
ప్రాసెస్సింగ్ ప్లాంట్ రిజిస్టర్ , డిస్పాచ్ రిజిస్టర్ బ్రీడర్ రిజిస్టర్ కచ్చితంగా సక్రమంగా నిర్వహించాలని,
అదేవిధంగా విత్తనాలు ప్రోసెసింగ్



చేసేప్పుడు కల్తీలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అదేవిధంగా ప్యాకింగ్ చేసేప్పుడు కూడా ఒక రకంలో ఇంకో రకం విత్తనాలు కలవకుండా జాగ్రత్త పడాలని, విత్తన బాగ్స్ పై ఆ రకం ప్రమాణాలు అన్ని ఉండేలా చూస్కోవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఫౌండేషన్ రిజిస్టర్ కచ్చితంగా నిర్వహించాలని చెప్పడం జరిగింది.ప్రతి నెల స్టాక్ రిపోర్టు తప్పని సరిగా మండల వ్యవసాయాధికారి ద్వారా జిల్లా కార్యాలయానికి అందచేయలని చెప్పటం జరిగింది.విత్తన చట్టం 1966 కి అనుగుణంగా అన్ని పాటించి వ్యాపారం చేస్కోవాలని అలా లేనిచో విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ శేఖర్, అశోక్ వర్ధన్ రెడ్డి, మరియు విజయ్ శేఖర్ మరియు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు సాంకేతిక వ్యవసాయ అధికారి శారదమ్మ పాల్గొనడం జరిగింది.

## మూడు రోజుల్లో..

# మూడు నెలలు పూర్తి..?

**నెలలు గడుస్తున్న జీతాలకు నోచుకోని ఏజెన్సీ ఉద్యోగులు..!**



ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 27:
మహానంది పుణ్యక్షేత్రంలో ఏజెన్సీ ఉద్యోగులుగా పనిచేస్తున్న సిబ్బందికి మూడు నెలలు గడుస్తున్న నేటికీ ఏజెన్సీ ఉద్యోగులు జీతాలు తీసుకోలేని పరిస్థితి. కోట్ల మేర ఆదాయం ఉన్న కింది స్థాయి ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి. గత నాలుగు రోజుల క్రిందట 75% జీతాలు చెల్లిస్తామని ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపిన సంగతి తెలిసిందే, అయితే నేటికీ ఎలాంటి జీతభత్యాలు పొందలేదని తెలుపుతున్న ఏజెన్సీ ఉద్యోగులు. ఇప్పటికైనా దేవస్థాన ఉన్నతాధికారులు స్పందించి తమ జీతాలు చెల్లించానని ఏజెన్సీ ఉద్యోగులు కోరుతున్నారు.

## గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని

# పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 27: రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రోడ్లు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని నంద్యాలలో ఆర్ అండ్ బి అధికారులు నంద్యాల శ్రీనివాస్ సెంటర్ నందు నిన్న రాత్రి చేపట్టడంతో పనులను స్వయంగా వెళ్లి పరిశీలించిన నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని అలాగే మంత్రి ఫరూక్ గారి సహకారంతో నంద్యాలను నందనవనముగా తీర్చే బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

## 52 లక్షల టీడీపీ

# సభ్యత్వాల నమోదు

**నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు**



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 27:
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు విచ్చలవిడిగా ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు.